www.suryaa.com
సూర్య
నేటి దినపత్రిక
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
బుధవారం 10, జనవరి 2024 పేజీలు - 8

# ప్రజాపాలన డేటా ఎంట్రీ త్వరగా పూర్తి చేయాలి



## జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

ప్రజా పాలన కార్యక్రమంలో అభయ హస్తం గ్యారంటీల అమలుకు ప్రజల నుండి అందిన దరఖాస్తులను వేగవంతంగా డేటా ఎంట్రీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి ఆదేశించారు. సోమవారం నల్గొండ పట్టణం రామగిరిలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నల్గొండ మున్సిపాలిటీకి సంబందించి ప్రజా పాలనలో ప్రజల నుండి అందిన అభయ హస్తం గ్యారంటీల దరఖాస్తుల డేటా ఎంట్రీని మిగతా 2లో

# అధిష్టానం ఆదేశిస్తే ఎంపీగా పోటీ చేస్తా : గొంగిడి

## వంగపల్లిలో బీఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో గొంగిడి





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నుండి తాను బరిలోకి అధిష్టానం ఆదేశిస్తే పోటీ చేసేందుకు డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సంసిద్ధత వ్యక్తపరిచారు. యాదగిరిగుట్ట మండలం వంగపల్లిలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం. ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, జడ్పీ చేర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీకి 2001 నుంచి కూడా ఉద్యమ పార్టీగా ఉన్నప్పటికీ కూడా అనేక ఎన్నికల సమయాలలో ప్రజలకి తెలంగాణ ఆవశ్యకత గురించి తెలియడం కోసం ఎంతో కృషి చేసింది అన్నారు. మరి ఎన్నికలలో పాల్గొంటూ ప్రజల్ని చైతన్యవంతులు చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకత గురించి ప్రజలకు తెలియజేస్తూ అందరిని కూడా మరి ఏం పని చేసిన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం అన్నారు. మరి బిఆర్ఎస్ పార్టీకి గెలుపు ఓటమి గురించి తెలుసు ఈ ఓటమి ఎట్లా ఎదురుకోవాలో కూడా తెలుసు ఎప్పుడు కూడా పార్టీ నీరుకారిపోయేది లేదు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మరి ప్రజలకి అందాల్సిన ప్రతి సౌకర్యాన్ని కూడా అందజేసే విషయంలో మరి బిఆర్ఎస్ పార్టీకి ఉంది అన్నారు. ప్రజలకు అండగా ఉండి వాళ్లకు కావాల్సిన సదుపాయాలు కావొచ్చు వాళ్ళ కావాల్సిన ప్రతి అవసరాన్ని కూడా బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు అండగా ఉంటుంది అని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత తెలియజేశారు. యాదగిరిగుట్ట మండలం వంగపల్లిలో బీఆర్ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి హాజరైన వీరు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సూదగాని హరిశంకర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు, జడ్పీటీసీలు, ఎంపీపీ లు, మండల పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్, పిఏసిఎస్ చైర్మన్లు, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, పాల సంఘం అధ్యక్షులు, వార్డు సభ్యులు, గ్రామశాఖ అధ్యక్షులు, యువజన, విద్యార్థి, సోషల్ మీడియా, బీఆర్ఎస్ విభాగాల నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# మంత్రి ఉత్తమ్‌ను కలిసిన దుబ్బాక నర్సింహా రెడ్డి



**నల్లగొండ జిల్లా బ్యూరో**

రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డిని నల్లగొండ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టీపీసీసీ అధికార ప్రతినిధి దుబ్బాక నర్సింహారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి శాలువా కప్పి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వారి వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా దీపోత్సవం



నల్లగొండ జిల్లా, అర్బన్‌న్యూస్ : ధనుర్మాస మహోత్సవంలో మంగళవారం 24వ పాశురం సందర్భంగా రామాలయంలో దీపోత్సవం భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ముల్లోకాలని రక్షించే భగవంతుడి క్షేమం కోరుతూ అండాళ్ తల్లీ బంగళశాసనం చేసిన సందర్భంగా ఈ పాశురం పాడింది. ఆలయ ప్రాంగాణమంత భక్తులు దీపాలు వెలిగించి మిగతా 2లో

# కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

## సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో హామీల అమలుపరస్తానని చెప్పి వాగ్దానం చేసిందని అట్టి హామీలను కచ్చితంగా అమలు చేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, డిమాండ్ చేశారు. మంగళవారం చౌటుప్పల్ పురపాలక పరిధి జయశ్రీ ఫంక్షన్ హాల్‌లో, యాదాద్రి జిల్లా స్థాయి శిక్షణ తరగతులు ప్రారంభమైనవి. ఈ శిక్షణ తరగతులను సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు పార్టీ జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. అనంతరం పార్టీ శ్రేణులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సిపిఎం పార్టీ రాష్ట్రంలో కీలక భూమిక పోషించనుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో భీఆర్ఎస్ అవలంబించిన అప్రజాస్వామ్య విధానాల వల్ల ఆ పార్టీ ఓడిపోయిందన్నారు. నూతనంగా గెలిచిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో స్థానిక ఉద్యమాలను బలోపేతం చేస్తూ పార్టీ బలాన్ని పెంచుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మొదటి రోజు రాజకీయ శిక్షణ తరగతులలో భాగంగా సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్, జాతీయ ఆర్థిక మతోన్మాద రాజకీయ పరినామాలు, కర్తవ్యాలపై పార్టీ శ్రేణులకు మిగతా 2లో

# నాకోసం కళ్యాణ లక్ష్మి చెక్కులను ఆపొద్దు

- మునుగోడు శాసన సభ్యులు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి
- ఏ సమస్య ఉన్న నా దగ్గరికి రండి నేను పరిష్కరిస్తా
- బెల్ట్ షాపులు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నా ధ్యేయం
- ఆరు గ్యారెంటీలకు సంబంధించి దళారులకు డబ్బులు ఇచ్చి మోసపోవద్దు



మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం నుండి మంజూరు అయిన కళ్యాణ లక్ష్మి చెక్కులను నాకోసం చెక్కులను ఆపొద్దవని అధికారులను మునుగోడు శాసన సభ్యులు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి కోరారు. మంగళవారం మునుగోడులోని తన క్యాంపు కార్యాలయంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఆయా గ్రామాల సర్పంచులతో కలిసి కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారుల గ్రామాలకు వెళ్లి చెక్కులను పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. మీ పనుల కోసం ఎవ్వరికీ ఒక పైసా కూడా ఇవ్వదు అన్నారు. ఏ సమస్య ఉన్న నా దగ్గరికి రండి నేను పరిష్కరిస్తానని తెలిపారు. నిజమైన తెలంగాణ ఇప్పుడు వచ్చిందని ప్రజల వద్దకే ప్రజాపాలన తీసుకురావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న ఆరు గ్యారెంటీలకు సంబంధించి దళారులకు డబ్బులు ఇచ్చి మోసపోవద్దని ఏ పని ఉన్న ఇక్కడ నా క్యాంప్ ఆఫీస్‌కి వస్తే పరిష్కరిస్తామని ప్రజలకు భరోసా ఇచ్చారు ఎమ్మెల్యే... బెల్ట్ షాపులు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నా ధ్యేయమని దానికోసం ప్రజలంతా నాతో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఏం.నరేందర్, డిప్యూటీ తహసిల్దార్ నెలపట్ల నరేష్,సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ మరియు డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, పాల్వాయి చెన్నారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు మిరియాల వెంకటేశ్వర్లు, పగిల్ల బిక్షం, జాల వెంకన్న యాదవ్, తాటికొండ సైదులు,వల్లూరి పద్మ లింగయ్య, జెనిగల సైదులు మహేశ్వరి, కుంభం చెన్నారెడ్డి, కుంభం వెంకటరెడ్డి, కుంభం భూపాల్ రెడ్డి, పాలకూరి చందు, సాగర్ల లింగస్వామి, ఎండి అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్ గౌడ్



వలిగొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వలిగొండ మండల అధ్యక్షుడిగా మారగోని శ్రీనివాస్ గౌడ్‌ను రాష్ట్ర కమిటీ చైర్మన్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ మంగళవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మారగోని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో మండల అధ్యక్షుడిగా ఎంపిక చేసినందుకు రాష్ట్ర చైర్మన్ శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరంను పటిష్టం చేసి ఉద్యమకారుల హక్కుల కోసం పనిచేస్తానని అన్నారు.

# నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుంది

## - ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి నిలుస్తోందని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లి గ్రామానికి చెందిన ఊదరి గాలయ్య భార్య ఊదరి పుష్పమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. మెరుగైన వైద్యం కోసం మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉబ్బు వెంకటయ్యకి తెలపగా ఇట్టి విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి తెలియజేసి వారి సహకారం ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కింద దరఖాస్తు చేసుకోగా 1,50,000 వేల రూపాయల ఎల్‌వోసి మంజూరైంది. ఈ మేరకు మంగళవారం మునుగోడు క్యాంపు కార్యాలయంలో ఊదరి పుష్పమ్మ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎల్‌వోసిని తన చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల ప్రభుత్వమని, పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు ఏ కష్టం వచ్చిన తన కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేతరాజు అచ్చయ్య, 4వ వార్డ్ కౌన్సిలర్ అంతటి బాలరాజు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు రావుల స్వామి, ప్రకాష్ పాల్గొన్నారు.

# ప్రజాపాలన డేటా ఎంట్రీ త్వరగా పూర్తి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి పరిశీలించారు. డేటా ఎంట్రీ జనవరి 12 లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, మున్సిపల్ కమిషనర్ కంధుకూరి వెంకటేశ్వర్లు ఉన్నారు.

# ఘనంగా దీపోత్సవం

(మొదటిపేజీ తరువాయి)

ఈ పాశురం పాడి ఆనందించారు. ధనుర్మాస ప్రవచనం స్వామి శ్రీ నల్లాన్ చక్రవర్థుల రామకృష్ణమాచార్యుల వారి మార్గదర్శనంలో ఈ కార్యక్రమంల నిర్వహించారు. ఆలయ అధికారులు, సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మోటకొండూరు మండలంలో

# కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మోటకొండూరు మండలంలో మంగళవారం 31మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. గత ప్రభుత్వ పలు పథకాలతో పాటు ఈ ప్రభుత్వం ఏర్పాటు చేసిన పథకాలను ప్రతి లబ్ధిదారులకు అందజేస్తామని బీర్ల ఐలయ్య అన్నారు. మోటకొండూరు మండలంలో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మాణం చేసి సొంత భవనాల్లో పాలన కొనసాగేలా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు సర్పంచ్ శ్రీలత, తహసీల్దార్ శాంతిలాల్, ఎంపీడీఓ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# యూటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



దేవరకొండ, మేజర్‌న్యూస్ ః దేవరకొండ మైనారిటీ గురుకుల పాఠశాలలో యూటిఎఫ్ క్యాలెండర్ మైనారిటీ గురుకులాల ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ. ప్రసాద్ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవరకొండ మండల కార్యదర్శి చిన్న ముత్యాలు, నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. శ్రవణ్ కుమార్, నల్లగొండ జిల్లా కార్యదర్శి కె. శివ కుమార్, దేవరకొండ మైనారిటీ గురుకుల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ



దేవరకొండ, మేజర్‌న్యూస్ ః దేవరకొండ పట్టణంలో నేడు మంగళవారం రోజున కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో (వ్యవసాయ మార్కెట్ యార్డ్) లో విద్యుత్ కాంట్రాక్టర్ల ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ కార్యక్రమంలో దేవరకొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లోకసాని శ్రీధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు యునుస్, విద్యుత్ ఏ ఈ చందు నాయక్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్, విద్యుత్ కాంట్రాక్టర్లు సంతోష్, పర్వతాలు, వెంకటేశ్వర్లు, కొర్ర పాండు, రాజు, కనకచారి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి మొక్కులు తీర్చుకున్న పల్లా దంపతులు



తిరుమలగిరి, మేజర్‌న్యూస్ ః మండలంలోని బోయ గూడెం గ్రామానికి చెందిన పల్లా సురేందర్ రెడ్డి, జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి కుందూరు జైవీర్ విజయం సాధించనట్లయితే తిరుపతిలో మెట్ల మార్గంలో శ్రీవారిని దర్శించుకుంటానని మొక్కిన మొక్కును, జైవీర్ భారీ మెజార్టీతో గెలిచినందున, మంగళవారం పల్లా సురేందర్ రెడ్డి దంపతులు మెట్ల మార్గంలో వెళ్ళి శ్రీవారి మొక్కు తీర్చుకున్నారు.

# కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

వివరించగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ వీరయ్య, రాష్ట్ర రాజకీయ పరిణామాలు, కర్తవ్యాలను పార్టీ శ్రేణులకు వివరించారు. ఈ శిక్షణ తరగతులలో జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశం, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి, కల్లూరి మల్లేశం, మేక అశోక్ రెడ్డి, మంగ నరసింహులు, జిల్లా సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, ఎండి పాషా, చౌటుప్పల్ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, మున్సిపాలిటీ కార్యదర్శి బండారు నరసింహ, సహాయ కార్యదర్శి దండ అరుణ్ కుమార్, చౌటుప్పల్ మున్సిపల్ సిపిఎం పార్టీ ఫ్లోర్ లీడర్ గోపగోని లక్ష్మణ్ గౌడ్, నాయకులు తడక మోహన్, రాగీరి కిష్టయ్య, బొజ్జ బాలయ్య, చీర్క సంజీవరెడ్డి, గోశిక స్వామి ఉష్కాగుల రమేష్ గౌడ్, బత్తుల దాసు ఎండి ఖయ్యూం, గుణమోని రాములు, కలకుంట్ల శివ, ఎస్.కె మదార్, ఎర్ర ఊషయ్య, బొడ్డు అంజిరెడ్డి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దరఖాస్తుల కంప్యూటికరణ వేగవంతం చేయాలి

## ఆర్డీవో ఆర్.దామోదర్ రావు



మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రజాపాలన దరఖాస్తుల కంప్యూటీకరణను వేగవంతం చేయాలని చండూరు ఆర్డీవో ఆర్.దామోదర్ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ మండల అభివృద్ధి కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తుల కంప్యూటికరణ పక్రయను అయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కంప్యూటికరణలో సిబ్బందికి ఏలాంటి పొరపాట్లు చేయవద్దని సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎం.నరేందర్, మండల అభివృద్ధి అధికారి అర్.భాస్కర్, డిప్యూటీ తహసిల్దార్ నేలపట్ల నరేష్, మండల పరిషత్ కార్యాలయ సూపరిం టెండెంట్ మేకల విజయభాస్కర్, అర్ఐ.నాగరాజు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ రవాణా చేస్తున్న రెండు ఇసుక లారీలు పట్టివేత

## అంతరాష్ట్రం అక్రమ రవాణా చేస్తున్న టిప్పర్ లారీలపై కేసు నమోదు




హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ ః అంతరాష్ట్రం నుండి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న రెండు టిప్పర్ లారీలపై కేసు నమాదు చేసిన సంఘటన సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బ్లూకోట్ సిబ్బంది పట్టణంలో మంగళవారం తెల్లవారుజామున వేపల సింగారం రోడ్డు వైపు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఎపి39టిఎఫ్9429, ఎపి39టిబి9429 అను రెండు టిప్పర్ లారీల డ్రైవర్లు ఆకుల మురళి, గుడిపూడి నర్సింహారావులు ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలంలోని కంచెల గ్రామం నుంచి హుజూర్‌నగర్ పట్టణముకు ఇసుక తరలిస్తుండగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సహకార సంఘాల సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మెల్యే పద్మావతి









కోదాడ, మేజర్ న్యూస్ : సహకార సంఘాల సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పద్మావతి కోరారు. యర్రవరం సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించిన నూతన గోదాం, గోల్డ్ చెస్ట్ లాకర్స్‌ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. సహకార సంఘాల ద్వారా రైతులకు వివిధ సేవలు అందేలా చూస్తానన్నారు. సొసైటీ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, జడ్పీటీసీ కృష్ణ కుమారి, ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మ య్య, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, ఎర్నేని బాబు, సర్పంచ్ వీరేపల్లి సుబ్బారావు, మాజీ ఎమ్మెల్యే చందర్ రావు, నంబూరి సూర్యం, సుభాష్ రెడ్డి, బాషబోయిన భాస్కర్, వరప్రసాద్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, సీఈఓ హుస్సేన్, లతీఫ్, మధు పాల్గొన్నారు.

# మాతృభాష ఎంతో మధురమైనది

## తెలుగు భాషోపాధ్యాయుల పాత్ర కీలకమైనది

## కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ సంజీవరావు



నాంపల్లి, మేజర్‌న్యూస్ః విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తెలుగు భాష ఎంతో ముఖ్యమని నాంపల్లి హైస్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సంజీవరావు అన్నారు. మంగళవారం నాంపల్లి హైస్కూల్‌లో నాంపల్లి, చింతపల్లి, మర్రిగూడ, గట్టుప్పల్ మండలలాల తెలుగు కాంప్లెక్స్ సమావేశాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఎంఇఓ గురువారావు ప్రారంభించి మాట్లాడారు. ఎంఇఓ గురువారావు మాట్లాడుతూ పాఠశాలలో ఉన్నతి కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్‌పిలుగా కృష్ణారెడ్డి, దామోదరాచారి వ్యవహరించారు.

# వత్తిడి నివారణకు వన భోజనాలు

## - శ్రీదేవి



భువనగిరిటౌన్, మేజర్‌న్యూస్ ః నిత్యం ఆర్‌టిసి ఉద్యోగులు మరియు కార్మికులు మానసికంగా, శారిరకంగా పనికి లోబడి వత్తిడికి గెరౌతున్నారని, అ వత్తిడిని నివారించడానికి వారికి వన భోజనాలు లాంటివి ఏర్పాటు చేయడంతో వారిలోని వత్తిడిని తగ్గించిన వారమౌతామని టిఎస్ ఆర్‌టిసి నల్లగొండ రిజినల్ మేనేజర్ శ్రీదేవి తెల్పారు. తెల్పారు.ఈ సందర్భంగా ఆర్‌టిసి ఉద్యోగులతో మరియు కార్మికులతో కలసి వనభోజనాలలో పాల్గోన్నారు.ఈ సందర్భంగా వారు పని ఒత్తిడి నుండి ఉపశనం అవుతారని తెల్పారు.ఈ సందర్భంగా వివిధ క్రీడలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేసారు.ఈ కార్యక్రమములో యాదగిరిగుట్ట డిపో మేనేజర్ శ్రీనివాస్,అసిస్టెంట్ మేనేజర్ హుస్సేన్,తదితరులు పాల్గోన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంను పరిశీలించిన ఎడ్ల రాజేందర్‌రెడ్డి



భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ ః ఈనెల 12,13,14 తేదిలలో తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి ఆద్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ సంక్రాతి సంబరాలు, జిల్లా స్దాయి గ్రామీణ క్రీడలను అత్యంత గొప్పగా నిర్వహించాలని అందుకు అనుగుణంగా మగళవారం భువనగిరి మార్కెట్ కమీటి చైర్మన్ ఎడ్ల రాజేందరెడ్డి,మున్సిపాల్ కౌన్సిలర్ గోమారి సుధాకర్‌రెడ్డి ఆద్వర్యంలో మైదానంను పరిశీలించారు.వీరితో పాటు నాయకులు అందె శంకర్,హమీద్ పాషా,రత్నపురం శ్రీనివాస్,కస్తూరి పాండు,హీరేకార్ అమర్నాద్ మరి ఉ పిటిలు పాల్గోన్నారు.

# విద్యార్థులకు దుస్తులు పంపిణి



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ః విద్యార్థులు మంచి విద్యనభ్యసించి నేటి సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగాలని లక్ష్మీపురం గ్రామసర్పంచ్ కు సుమ వెంకటమ్మ శ్రీనివాసరెడ్డి కోరారు. మండలంలోని లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాలలో సంక్రాంత్రి పండుగను పురస్కరించుకని విద్యార్థులకు నూతన దుస్తులు మంగళవారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులందరు పైవేటు విద్యార్థులకు ధీటుగా రాణించాలన్నారు. పోటీ ప్రపంచంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తన ప్రతిభను చాటేవిధంగా సిద్ధం కావాలన్నారు. విద్యార్థులలో దాగివున్న ప్రతిభను గుర్తించి ఉపాధ్యాయులు తగిన విధంగా నైపుణ్యతను పెంచే విధంగా ప్రత్యేక శ్రద్ధతో విద్యార్థులను తీర్చి దిద్దాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాబునాయక్, పి. అరుణ, ఆయాలు పాల్గొన్నారు.

# ఆక్సిజన్ కాన్సంట్రేటర్ బహూకరణ






కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : వాసవీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో కోదాడ ప్రభుత్వాసుపత్రికి ఆక్సిజన్ కాన్సంట్రేటర్ బహూకరించారు. బండారు పద్మ, సాంబశివరావు దంపతుల మనుమరాలు చార్వి ఉదంతిక పేరుమీద ఆక్సిజన్ కాన్సంట్రేటర్ కొనుగోలు చేసి ఆస్పత్రి సూపరిండెంట్ దశరధ నాయక్‌కు అందజేశారు. క్లబ్ గవర్నర్ రాచర్ల కమలాకర్, వేణుమాధవ్, పబ్బా గీత, విజయ శేఖర్, జగిని ప్రసాద్, లక్ష్మి నర్సయ్య, బెలిదె భరత్, బండారు శ్రీనివాసరావు, రంగారావు, హరి ప్రసాద్, వెంపటి మధుసూదన్ రావు, రాయపూడి వెంకటనారాయణ, జయకృష్ణ, ఇమ్మడి అనంత చక్రవర్తి, భరత్ చంద్ర పాల్గొన్నారు.

# ఎంపిఎల్ పరిశ్రమ విస్తరణ పనులను వెంటనే నిలిపివేయాలి : సిపిఐ

చిట్యాల, మేజర్‌న్యూస్ : ఎంపిఎల్ పరిశ్రమ విస్తరణ పనులు ఆపివేయాలని చిట్యాల తహసిల్దార్ దశరథ నాయక్‌కు సిపిఐ మండల పార్టీ వినతిపత్రం అందజేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ పిట్టంపల్లి, వేలిమినేడు పరిసర గ్రామాలలో కాలుష్యం పెరిగి భూగర్భ జలాలు కలుషితం కావడం ప్రజలు అనేక వ్యాధులకు గురికావడం పంటలు పండక పోవడం వాయు కాలుష్యాన్ని పెంచే స్పాంజ్ ఐరన్ కంపెనీ మూలంగా జననివాసాలకు ఇబ్బందిగా పరిణమించింది ఎంపిఎల్ పరిశ్రమ విస్తరణ పనులను ఆపేసి ఈనెల 19న జరిగే ప్రజాభిప్రాయ సేకరణను జిల్లా కలెక్టర్ ద్వారా రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి ఎండీ అక్బర్, బొలుగురి లింగయ్య, దేవేందర్ గౌడ్, మేకల బిక్షం గౌడ్,నామని అంజయ్య,గుండాల సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇరుగదిండ్ల అభినయను అభినందించిన ఎమ్మెల్యే బాలునాయక్



దేవరకొండ, మేజర్‌న్యూస్ ః దేవరకొండ పట్టణానికి చెందిన నిరుపేద కుటుంబంలో పుట్టిన మట్టిలో మెరిసిన ఆణిముత్యం అభినయ ఇటీవల లండన్ లో ఎంబీఏ సీటు పొందిన సందర్భంగా నేడు ఎమ్మెల్యే బాలునాయక్ ఆమెను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. చదువుకు పేరికం అడ్డురాదు క్ర మశిక్షణతోటి చదుకుకొని తల్లిదండ్రులకు మన ప్రాంతానికి విదేశాలలో ఉన్నత చదువుల కోసం సీటు సంపాదించిన అభినయను ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువుల్లో విద్యార్థులు రాణించాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్, ఆమె తండ్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శిశు సంక్షేమం పై సమీక్ష

## - కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి, నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ చింతపల్లి జడ్పీటిసి




చింతపల్లి, మేజర్‌న్యూస్ : గ్రామాలలో అసంపూర్తిగా నిలిచిన అంగన్వాడీ భవణాల నిర్మాణాల పూర్తి చేయాలని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ చింతపల్లి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఐదవ స్థాయి సంఘం ఆధ్వర్యంలో మహిళా శిశు సంక్షేమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు పంపిణీ చేసే గుడ్లను, పాలు నాణ్యతగా ఉండేలా చూసుకోవాలని ఆమె అన్నారు. బాల్య వివాహాలు అరికట్టేందుకు చర్యలు తీసుకోని గ్రామాలలో జిల్లా పరిషత్ పాఠశాలలో బాల్య వివాహాల మీద అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని ఆమె అన్నారు. శిశు గృహాలో ఉన్న శిశువులను ఆరోగ్యంగా ఉండేలా సంరక్షణ బాధ్యత తీసుకోవాలని అన్నారు. బాల అమృతం సరైన సమయంలో ఇచ్చి వారి ఎదుగుదలకు అధికారులు సహాకరించాలని కోరారు. గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారం ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, డిడబ్ల్యూ ఓపిడి కృష్ణవేణి, జడ్పీటిసిలు, సి.డి.పి.ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడిగా మేడి హరికృష్ణ



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటయింది. గ్రామానికి చెందిన జిల్లా యువజన సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ గత కొన్ని ఏళ్లుగా వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఏడుగురు వ్యక్తులతో కలిసి సంస్థ ఏర్పాటు చేసుకొని సోమవారం రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. అధ్యక్షుడు మేడి హరికృష్ణ సారధ్యంలో భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకుని సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు కమిటీ సభ్యులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# విద్యార్థుల ఉత్తమ భవిష్యత్తే కస్తూరి ఫౌండేషన్ లక్ష్యం



మునుగోడు, మేజర్‌న్యూస్ : విద్యార్థుల ఉత్తమ భవిష్యత్తే కస్తూరి ఫౌండేషన్ లక్ష్యం అని ఫౌండేషన్ సభ్యులు పిన్నింటి నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివే సుమారు 80 మంది పదవ తరగతి విద్యార్థులకు రాబోయే వార్షిక పరీక్షల దృష్ట్యా కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ సహకారంతో రూపొందించిన "స్టడీ మెటీరియల్"ను కస్తూరి ఫౌండేషన్ సభ్యులు విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్బంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ గత 8 సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలకు భవన మరమ్మత్తులు, పెయింట్స్, నూతన అంగన్వాడీ భవన నిర్మాణాలు, మౌలిక వసతులతో పాటు విద్యార్థులకు ప్రతి విద్యా సంవత్సరం నోటు పుస్తకాలు, స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే నిరుపేద విద్యార్థుల కోసమే కస్తూరి ఫౌండషన్ పనిచేస్తుందని తెలిపారు. కస్తూరి ఫౌండేషన్ సహకారంతో ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రములోని కొన్ని వందల ప్రభుత్వ పాఠశాలలను మరమ్మత్తులు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు పరిస్థితులకు అనుగుణంగా అనుగుణంగా దేనికైనా సర్దుకుపోయే మనస్తత్వం కలిగి ఉంటారని, భవిష్యత్తులో ఆ మనసత్త్వమే ఉత్తమ పౌరులుగా ఎదగడానికి సహకారం అందిస్తుదని అలాంటి విధ్యార్దుల యొక్క విద్యాభివృద్ధి కోసం కస్తూరి ఫౌండేషన్ నిరంతరం పని చేస్తుదని తెలిపారు. పేదవారు విద్యకుదూరం కావొద్దనే లక్ష్యంతో కస్తూరి ఫౌండేషన్‌ను స్థాపించామన్నారు. విద్యార్థులకు మెటీరియల్ అందించిన కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ కి ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఉపాధ్యాయులు చంద్రం, యాదయ్య, కళావతి పేసర్ల హరీష్ పాల్గొన్నారు.

# మునుగోడు ఎమ్మెల్యేను కలిసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్ నేత



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు శాసన సభ్యులు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి మంగళవారం వివిధ కార్యక్రమాలలో పాల్గొనగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్ నేత ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి ఎమ్మెల్యే ఫోటోతో కూడిన జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు అభివృద్ధికి అత్యదిక నిధులను తీసుకురావాలని అభివృద్ధికి ప్రత్యేక కృషి చేయాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఎస్ డైరెక్టర్ మేకల మల్లయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోల్లం వెంకన్న యాదవ్, సాగర్ల లింగస్వామీ, పాలకూరి యాదయ్య, ఆరేళ్ల సైదులు, బొడ్డు యాదయ్య, జిట్టగొని సైదులు, పందుల సంపత్ తది తరులు పాల్గొన్నారు.

# నేడే వేలిమినేడు సహకార సంఘం చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం వెలిమినేడు గ్రామం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ రుద్రారపు బిక్షం పాలకవర్గానికి



తెలియకుండా సొంత నిర్ణయాలు తీసుకోవడం ముఖ్యంగా ధాన్యం కొనుగోలు సమయంలో బాధ్యతారహిత్యంగా వ్యవహారించినారని అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని సహకార సంఘం చట్టం 1964 ప్రకారం మెజార్టీ సభ్యులు జిల్లా అధికారికి వినతి పత్రం అందజేసి అవిశ్వాసం కోరడమైనది. సగం కన్నా ఎక్కువ డైరెక్టర్లు అవిశ్వాసానికి మద్దతు తెలియపరుస్తున్నారు కాబట్టి జిల్లా సహకార సంఘం అధికారి ఆధ్వర్యంలో బుధవారం అవిశ్వాస తీర్మానంపై సమావేశం ఏర్పాటు చేయడమైనది అని తెలిపారు. అవిశ్వాస తీర్మానానికి డైరెక్టర్లు బొంతాల అంజిరెడ్డి, గడ్డం సత్తిరెడ్డి, ఏనుగు రఘుమారెడ్డి, టేకుల కవిత, మేడి అచ్చుమ్మ, మామిడి శ్రీరాములు, ఎద్దుల అజిత్ రెడ్డి, మురాల గోపయ్య, గంగాపురం భాస్కర్, బోయపల్లి స్వామి, పిశాటి భీష్మ రెడ్డి, కోనేటి లింగయ్య మద్దతుగా నిలిచారు.

## వీరేశం గెలుపుతో

# మొక్కులు తీర్చుకున్న జడల పూలమ్మ చిన్న మల్లయ్య యాదవ్



చిట్యాల, మేజర్‌న్యూస్ : నకిరేకల్ ఎమ్మెల్యేగా వేముల వీరేశం విజయం సాధించడం తో మొకును తీర్చుకోవడానికి తిరుపతి వెళ్ళి వెంకటేశ్వర స్వామి వారి నీ దర్శనం చేసుకుని మొక్కు తిరుచుకోన్న కౌన్సిలర్ జడల పూలమ్మ చిన్న మల్లయ్య యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతు అసెంబ్లీ ఎన్నికల లో వేముల వీరేశం కాంగ్రెస్ పార్టీ తరఫున భారీ మెజారిటీతో గెలవడంతో తిరుమల తిరుపతి దేవస్థా నంలో స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నాం.

# మానవత్వం చాటిన మంద బ్రదర్స్

## బెడ్ షీట్స్ పంపిణీ చేసిన ఎంఎన్ఆర్ ఫౌండేషన్

హాలియా, మేజర్‌న్యూస్ : మున్సిపాలిటీ పరిధిలో మతిస్థి మితం లేని, యాచకులకు దుప్పట్లు పంపిణీ చేసిన ఎంఎన్ఆర్ ఫౌండేషన్ సభ్యులు ఈ సందర్భంగా ఎం ఎన్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మంద నరేందర్ రెడ్డి మాట్లాడుతూ చలి తీవ్రత వల్ల ఇబ్బంది పడుతున్నా వారికి బెడ్ షీట్స్ మా ఎంఎన్ఆర్ ఫౌండేషన్ ద్వారా పంపిణీ చేయడం బాధ్యతగా ఫీలయ్యామన్నారు. మా సంపాదనలలో కొంతైనా పేదవారికి సహాయ సహకారాలు అందించాలనే దృఢ సంకల్పంతో నిర్మించిన ఎంఎన్ఆర్ ఫౌండేషన్ ద్వారా భవిష్యత్తులో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రాజేష్ నరేష్ జానీ తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటికి రాములోరి అక్షింతలు పంపిణీ



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : అయోధ్య రామయ్య అక్షింతలు చౌటుప్పల్ పట్టణానికి చేరుకున్న సందర్భంగా భాజపా చౌటుప్పల్ మున్సిపల్ ఉపాధ్యక్షులు గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులు మేళా తాళాలతో ఘన స్వాగతం పలికారు. అయోధ్య రామాలయంలో శ్రీ రామచంద్ర మూర్తి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా అయో ధ్య నుండి శ్రీరామచంద్రమూర్తి ప్రసాదంగా అక్షింతలను చౌటుప్పల్ పురపాలక పరిధి 19వ వార్డులో అక్షింతలు ఉన్న కలశంలకు భక్తిశ్రద్ధలతో, నియమనిష్ఠలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గడపగడపకు రామయ్య అక్షింతలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, భాజపా జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్, ఉడుగు వెంకటేశం, పోలోజు శ్రీధర్ బాబు, కాసుల వెంకటేశం, మునుకుంట్ల సత్యనారాయణ, మారగొని గణేష్, మలిగే రవి, వెంకటేశం, అశోక్, శివాజీ, శశిధర్ రెడ్డి, గణేష్, శివకుమార్ పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామికి ఆకు పూజ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో మంగవారం క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళార్చనలు కొనసాగాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారాధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వంహించారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహించారు. ప్రధాన ఆలయంలో స్వయంభూలను కవచం మూర్తులను పూజించిన అర్చకులు మం డపంలో ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు.పాతగుట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. అనుబంధ రామలింగే శ్వరుడిని కొలిచి చర మూర్తులను పంచామృతాలతో అభిషేకించి బిల్వ పత్రాలతో అర్పించారు. మంగళవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 18,78,702. ఒమేగా హాస్పిటల్ వాస్తవ్యులు శ్రీకాంతారావు హైదరాబాద్ వాస్తవ్యులు దేవస్థానం పాఠశాల విద్యార్థులకు టవల్, పంచలు వితరణ చేసినారు.

## ఎంపీపీకి అభినందనలు



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్యకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు చింతా శ్రీనివాసరెడ్డి తదితరులు అభినందనలు తెలిపారు. ఎంపీపీకి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అశోక్, క్షత్రయ్య పాల్గొన్నారు.

## అయ్యప్ప మాలధారణ భక్తులకు అన్నదానం

### అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు

### దాతలను సన్మానిస్తున్న గురుస్వాములు





కొండమల్లేపల్లి, మేజ ర్‌న్యూస్ : మండల కేంద్రంలో చౌరస్తాలో గల శ్రీ సీతా రామాంజనేయ చంద్ర మౌళీశ్వర అయ్యప్ప దేవాలయ సము దాయంలోని అయ్య ప్ప గర్భగుడి వద్ద చిట్టెడి ప్రభాకర్ రెడ్డి గురుస్వామి, చేరుపల్లి గోపి స్వామి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా దేవాలయం లో మండల కాలం నుండి కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమంలో భాగస్వాములై మంగళవారం ఒకరోజు అన్నదాన కార్యక్రమానికి చిట్టెడి ప్రభాకర్ రెడ్డి గురుస్వామి, చేరుపల్లి గోపి స్వామిలు సహకరించి మాలాధారణ చేసిన స్వాములకు అన్నదానం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి సహకరించిన చిట్టెడి ప్రభాకర్ రెడ్డి గురుస్వామి, చేరుపల్లి గోపి స్వమిలను అయ్యప్ప సేవా సమితి స్వాములు శాలు వాలతో వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిట్టెడి ప్రభాకర్ రెడ్డి గురు స్వామి, భూతరాజు సత్తయ్య స్వామి, బొడిగె సాంబశివ స్వామి, బోడిగే శంకర్ గౌడ్ స్వామి, గోపి స్వామి, ఐడియా రాజు స్వామి, కుంభం గిరి గౌడ్, బిక్షం, అయ్యప్ప మాలధారణ స్వాములు, తదితరులున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యా వ్యవస్థ మెరుగుపడాలి

### – మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలో విద్యా వ్యవస్థ మెరుగుపడాలి అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం మునుగోడులోని తన క్యాంపు కార్యాలయంలో పిఆర్ టియుటిఎస్ క్యాలెండర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న విద్య వ్యవస్థ పని తీరుపై ఆయన చర్చించారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యా వ్యవస్థ మెరుగుపడాలని, పిల్లలు ప్రైవేట్ బడుల వైపు చూడకుండా ప్రభుత్వ బడులను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ప్రతి మండలంలో 8 నుండి 10 ప్రభుత్వ పాఠశాలలను మోడల్ పాఠశాలలుగా అభివృద్ధి చేయడానికి కావలసిన మౌలిక సదుపాయాల పై వారం రోజుల్లో రిపోర్ట్ ఇవ్వండని మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ నిధులతో పాటు ఇతర నిధులను సమకూర్చి మోడల్ పాఠశాలలను అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ పనితీరును మార్చుకోవాలని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని కోరారు. పిఆర్‌టియుటిఎస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మునుగోడు మండల ఎంఈఓ నరసింహ, పిఆర్‌టియుటిఎస్ నాయకులు యూసుఫ్ పాషా, శ్రీనివాస్, కళావతి లతోపాటు పలువురు టీచర్లు పాల్గొన్నారు.



### మాస శివరాత్రి దక్షిణా వృత శంఖములతో

## మహాన్యాస రుద్రాభిషేకము





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో మంగళవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న పర్వత వర్ధిని సమేత శ్రీ రామలింగేశ్వర స్వామివారి ఆలయంలో మంగళవారం మాస శివరాత్రి పురస్కరించుకొని అర్చక స్వాములు స్వామివారికి 108 దక్షిణావృత శంఖములతో ప్రదోషకాలంలో స్వామి వారి స్పటిక లింగానికి మహన్యాసక పూర్వక రుద్రాభిషేకం ఒక గంటపాటు వైభవంగా నిర్వహించడం జరిగింది. రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహొామం నిర్వహించారు. మాస శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని శివాలయం నందు అభిషేకము అర్చనలు రుద్రోహం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ కె. ఎల్. ఎన్ చారి, సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## నోముల నర్సింహయ్య 68వ జయంతి



హాలియా, మేజర్‌న్యూస్ : అనుముల మండల కేంద్రం లో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో కీర్తిశేషులు బడుగు బలహీన వర్గాల నాయకుడు మాజీ ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య 68వ జయంతి ఉత్సవాలు అమరవీరుల స్థూపం వద్ద నోముల నరసింహయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ జువ్వాజి వెంకటేశ్వర్లు, పొదిల శ్రీనివాస్, సురభి రాంబాబు, వెంకటయ్య, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, లింగయ్య. కృష్ణ, రామలింగయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌పిఎస్ జిల్లా ఆద్యక్షులుగా దుబ్బ రామకృష్ణ

భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ : యాదాద్రిభువనగిరి జిల్లా ఎంఆర్‌పిఎస్ జిల్లా ఆద్యక్షులుగా దుబ్బ రాయకృష్ణ మాదిగాను ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్‌రావు భవనంలో ఎస్సీ దర్గీకరణ సాధన కోరకు ఎంఆర్‌పిఎస్, దాని అనుభంద సంఘాలు జిల్లా స్ధాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ముఖ్య అతిధిగా రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగా పాల్గోని మందకృష్ణ మాదిగా ఆదేశాల మేరకు జిల్లా కమీటిని ఎన్నుకున్నారు.నూతన జిల్లా అధ్యక్షులుగా దుబ్బ రాయకృష్ణ మాదిగను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమములో రాష్ట్ర కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగా,రాగల ఉపేందర్ మాదిగా,శేఖర్ మాదిగా తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా మధుకర్ జన్మదిన వేడుకలు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : లియంగ్ డైనమిక్ లీడర్ మధుకర్ అన్న గారికీ హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు మీకు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దీవెలను ఎల్లా వేళలా ఉండాలని కోరుకుంటు మీరు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మధుకర్ కు శాలువాలతో సత్కరించి కేక్ కట్ చేసిన కానుగు బాలరాజ్, గుడ్ల నరేష్ కుమార్, చందర్, మాటూరి నరేష్, రాజు, చండీ, తదితరులు ఈ జన్మదినం వేడుకల్లో పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రాష్ట్రాల అభివృద్ధి

### మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్



నూతనకల్, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వ నిధులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతోనే రాష్ట్రాల అభివృద్ధి సాధ్యమని మాజీ భువనగిరి పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య గౌడ్ అన్నారు.వ ంగళవారం మండల కేంద్రంలో బత్తిని లింగయ్య నివాస గృహంలో ఏర్పాటు చేసిన తేనేటి విందు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో తెలంగాణ రాష్ట్రంలో సీసీ రోడ్ల నిర్మాణం, రైతు వేదికలు స్మశాన వాటికలు వంటి నిర్మాణాలు జరిగాయని అన్నారు.ఉపాధి హామీలో లక్షలాది మందికి పని కల్పిస్తున్నామని అన్నారు. ప్రధానమంత్రి మోడీ రైతు సంక్షేమం కొరకు ప్రతి ఒక్కరికి 2000 రూపాయలు చొప్పున సంవత్సరానికి మూడుసార్లు ఆర్థిక సాయం అందజేస్తున్నారని,చిరు వ్యాపారాలకు ప్రధానమంత్రి ముద్ర లోన్లు పి.ఎం.ఇవై వంటి స్కీం ద్వారా చిరు వ్యాపారులకు అతి తక్కువ వడ్డీకే రుణ సౌకర్యాన్ని కల్పిస్తున్నారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందేలా వివరించాలని ప్రజా ప్రతినిధులకు అధికారులకు బిజెపి నాయకులకు సూచించారు.రానున్న పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి బలపరిచిన అభ్యర్థిని గెలిపించి మోడీని మూడవసారి ప్రధానిగా చేయాల్సిన బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో తుంగాతుర్తి నియోజకవర్గ బిజెపి ఇంచార్జి కడియం రామచంద్రయ్య, నియోజకవర్గం కన్వీనర్ కాప రవికుమార్, మండల అధ్యక్షుడు మద్ది సంజీవరెడ్డి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# గడ్డు పరిస్థితి

తిప్పర్తి, మేజర్‌న్యూస్ ః దేశ ఆర్థిక వ్యవస్థ మరింత గడ్డుపరిస్థితిని ఎదుర్కొంటున్నది. కార్పొరేట్లకు ఉద్దీపన వంటి ప్యాకేజీలు ప్రకటించినా ఇప్పట్లో ఎగబాకే సూచనలు కనిపించడం లేదు. రెండురోజులకత్రం వెల్లడైన అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ(ఐఎంఎఫ్) నివేదికలో భారత్ ఆర్థిక వ్యవస్థ తాము ఊహించిన దానికంటే ఎక్కువగా మందగించిందని తేల్చింది. తాజాగా భారతీయ రిజర్వు బ్యాంక్(ఆర్‌బీఐ) గవర్నర్ శక్తికాంతదాస్ కూడా ఆర్థిక సంక్షోభం ఇంతగా దిగజారుతుందని తాను అనుకోలేదని అన్నారు. అంటే సంక్షోభ తీవ్రత ఎంత ఆందోళనగా ఉందన్నది తెలుస్తోంది. ఇక ఈ పరిస్థితిని చక్కదిద్దడం తనవల్ల కాదన్న అభిప్రాయానికి దాస్ వచ్చేశారు. వాస్తవానికి వృాఎద్ధిరేటు ఐదు శాతానికి పడిపోవడం ఆశ్చర్యంగా ఉందని శక్తికాంతదాస్ నోటివెంట అలాంటి మాటలు రావడాన్ని బీజేపీ పెద్దలు ఊహించి ఉండరు. ఎందుకంటే ఏరికోరి శక్తికాంతదాస్‌ను ఆర్‌బీఐ గవర్నర్‌గా ప్రధాని మోడీ తెచ్చిపెట్టుకున్నారు. ఇప్పుడు ఆయన కూడా చేతులెత్తేయడం గమనార్హం. సంక్షోభాన్ని గట్టెక్కిస్తారని ఆశించిన బీజేపీ నేతలకు ఆర్‌బీఐ గవర్నర్ వ్యాఖ్యలు రుచించకపోయి ఉండొచ్చు. ఎంతోకొంత పడిపోతుందని అంచనా వేశాం తప్ప ఇంత తక్కువగా ఉంటుందని అనుకోలేదని వృాఎద్ధిరేటును చూసి ఆయన ఆశ్చర్యపోవడంలో వింతేమీ లేదు. కేంద్రంలోని కార్పొరేట్ వింగ్‌లో ఆర్థిక సెక్రటరీగా గుర్తింపు తెచ్చుకున్న శక్తికాంతదాస్‌కు ఆర్థిక పరిస్థితి గురించి ముందుగానే అంచనా లేదనుకోవడం అమాయకత్వమే అవుతుంది. ఆయన మోడీకి నమ్మినబంటు. ప్రస్తుత పరిస్థితుల్లో మందగమనాన్ని అంచనా వేసి చెప్పడం కష్టమేనని చెప్పిన గవర్నర్.. రెండో త్రైమాసికంలో వృాఎద్ధి మరింత కుంగిపోయే అవకాశం ఉందని చెప్పకనే చెప్పారు. అయితే, ఉద్దీపన చర్యలతో దేశ ఆర్థిక వ్యవస్థ తిరిగి వేగంగా వుంజుకుంటుందన్న ఆశ ఆయనకు ఏ కోశానా లేదు. పొమ్మనలేక పొగపెట్టినట్టుగా రఘురామ్‌రాజన్‌ను, ఉర్జిత్‌పటేల్‌ను తప్పుకునేలా చేసిన మోడీ సర్కార్ శక్తికాంతదాస్‌ను అలా సాగనంపుతారని అనుకోలేం.

కార్పొరేట్ అనుకూల నిర్ణయాలే ప్రస్తుత ఈ పరిస్థితికి కారణం. నోట్లరద్దు, జీఎస్టీలు ఆర్థికరంగాన్ని మరింత ఆందోళనలోకి నెట్టేసాయి. ఈ విధానాలు చిన్న వ్యాపారులు, అసంఘటిత రంగాలను కుప్పకూల్చాయి.. కనీస వేతన చట్టం అమలుగాక పోవడం, ఉపాధి తగ్గడం, ఉద్యోగాలు పోవడం జరుగుతున్నాయి. కార్పొరేట్లకు, పారిశ్రామికవేత్తలకు లక్షల కోట్ల రుణాలివ్వడం వల్ల బ్యాంకులు దివాళా తీశాయి. ఎల్ఐసీ, బీఎస్ఎన్ఎల్, ఎయిర్ ఇండియాలను అమ్మకానికి పెట్టింది. అందులో భాగంగానే భారత్ పెట్రోలియం సంస్థను అమ్మేయడానికి రేటు కూడా ఖరారు చేసింది. ఆఖరుకు రక్షణ సంస్థలనూ ప్రయివేటీకరించేందుకు సిద్ధమైంది. బొగ్గులోనూ విదేశీ పెట్టుబడులకు ఆహ్వానం పలికింది. ప్రస్తుత సంక్షోభానికీ, ప్రజల మధ్య అసమానతలు పెరగడానికీ ప్రధాన కారణం ప్రభుత్వరంగాన్ని విస్మరించి ప్రయివేటు పెట్టుబడులకు అనుమతించడమేనన్నది అనుభవం చెవుతున్న సత్యం.

వృాఎద్ధి రేటు ఐదుశాతంగా పడిపోయిందని కేంద్రప్రభుత్వం గతనెలలోనే ప్రకటించింది. అయితే, మందగమన పరిస్థితులు పోయి ఆర్థిక వ్యవస్థ ఎప్పుడు కోలుకుంటుందన్న దానికి శక్తికాంతదాస్ వద్ద స్పష్టమైన సమాధానం లేదు. సర్కారు సరైన చర్యలు తీసుకుంటే పరిస్థితులు చక్కబడొచ్చంటున్న ఆర్‌బీఐ గవర్నర్ ఇప్పుడు తీసుకుంటున్న నిర్ణయాలు మంచివేనని చెప్పేందుకు వెనుకాడుతున్నారు. రిజర్వు బ్యాంకు నుంచి అందుకున్న లక్షన్నరకోట్లకు పైగా సొమ్ములో బ్యాంకులకు రూ. 70వేలకోట్లను కేంద్రం కేటాయించింది. నిరర్థక ఆస్తుల ఊబిలోకి జారిపోయిన బ్యాంకులను బయటకు లాగే పేరిట విడతలవారీగా వేలకోట్లు కుమ్మరిస్తున్నది. బ్యాంకుల వద్ద డబ్బు లేకపోవడానికి కారణం పారిశ్రామికవేత్తల్లో కొందరు తీసుకున్న డబ్బును చెల్లించకుండా ఎగ్గొట్టడమే. బ్యాంకులను మోసగించిన వారిపై ఎలాంటి చర్యలూ లేవు. వారి నుంచి వసూళ్లు చేస్తున్నదీ లేదు. మందగమనానికి ప్రజల్లో కొనుగోలుశక్తి లేకపోవడమే ప్రధాన కారణం. విదేశీపెట్టుబడుల కోసం ద్వారాలు తెరవడం, పారిశ్రామికవేత్తలకు ఉద్దీపనలు, రాయితీలు, వడ్డీరేట్లు తగ్గించడం వంటి నిర్ణయాలు తీసుకున్నా ఇవేమీ దిగజారుతున్న ఆర్థిక వ్యవస్థను ఆదుకోలేవన్నది ఆర్థికనిపుణుల విశ్లేషణ.

యాజమాన్యాలను ఆదుకునేందుకు కేంద్రం పెద్దలు హడావుడి పడ్డారే గాని, ఉద్యోగాలు కోల్పోయిన వారికి, నిరుద్యోగులకు సహాయంగా చిటికెన వేలు కదల్చలేదు. ఈ ఉద్దీపన కుబేరులకు తప్ప సామాన్యులకు ఒరగబెట్టిందేమీ లేదు. కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మోడీ ప్రభుత్వం వ్యవహరించిన విధానాల వల్లనే అసమానతలు పెరిగాయన్నది వాస్తవం. ఈ సంక్షోభం నుంచి గట్టెక్కేందుకు, ప్రభుత్వ పెట్టుబడులను ప్రోత్సహించడమే పరిష్కారమార్గమని అమర్త్యసేన్, ప్రభాత్‌పట్నాయక్ లాంటి ఆర్థిక వేత్తలతో పాటు వామపక్షాలూ చెబుతున్నాయి. పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న మోడీ ప్రభుత్వం మేధావుల విజ్ఞప్తులను చెవికెక్కించుకుంటున్నదెక్కడీ.

# మహా మంచిమాట

కోదాడ, మేజర్‌న్యూస్ ః కులం అడ్డుగోడలు - మతం నిలువు గోడలు మనిషి జీవితాన్ని ఛిద్రం చేస్తున్న సమాజం మనది. తమ కులానికి చెందని వారిని, తమ మతం కానివారిని ప్రేమించినందుకు, పెండ్లాడినందుకు సొంత బిడ్డల్ని సైతం నిర్ధాక్షిణ్యంగా నరికి చంపుతున్న దుస్థితి. ఈ నేపథ్యంలో బుధవారంనాడు సర్వోన్నత న్యాయస్థానం కుల, మతాంతర వివాహాలపై వెలువరించిన అభిప్రాయం అక్షరాలా అనుసరణీయం. "కులాంతర, మతాంతర వివాహాలకు వ్యతిరేకం కాదు. అలాంటి వివాహాలవల్ల 'సమాజవాదం' బలపడుతుంది. హిందూ-ముస్లిమ్ వివాహాలు కూడా ఆమోదయోగ్యమే. చట్టప్రకారం ఒకరినొకరు పెండ్లాడితే సమస్య ఏముంటుంది. కులాల అంతరాలు కూడా తొలగిపోతే మంచిదే. ఉన్నత కులాలు, నిమ్న కులాలుగా చెప్పుకుంటున్నవాళ్లు పెండ్లిండ్లు చేసుకుంటే మరింత మేలు" అని జస్టిస్ అరుణ్ మిశ్రా, జస్టిస్ ఎం.ఆర్.షాలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన హిందూ యువతిని ముస్లిం యువకుడు హిందూ మతంలోకి మారి పెండ్లి చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ ఆమె తండ్రి హైకోర్టును ఆశ్రయించగా, హైకోర్టు ఆ ఇద్దరూ కలిసి జీవించవచ్చునని తీర్పునిచ్చింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ అమ్మాయి తండ్రి సుప్రీం కోర్టును ఆశ్రయించగా ఈ కేసును విచారించేందుకు ధర్మాసనం అంగీకరించలేదు. ఈ కేసు విచారణ జరపబోమని స్పష్టం చేస్తూ "ఆమె ప్రయోజనాలు కాపాడాలని తాము కోరుకుంటున్నామని, ఆ యువతిని బాగా చూసుకోవాలని, నమ్మకమైన భర్తగానేకాక గొప్ప ప్రేమికునిగా మసలుకోవాలని" కోర్టు అతనికి సూచించింది.

భారత రాజ్యాంగం, చట్టం ఏనాడూ కుల, మత వివక్షలను అంగీకరించలేదు. వ్యక్తులు ఏ మతం నుంచి ఏ మతంలోకైనా మారే స్వేచ్ఛను, అలాగే ఏ మతం, కులంవారినైనా వివాహమాడే అవకాశాన్ని కల్పించింది. ఇందుకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకునేవారిని శిక్షించేందుకు కఠిన చట్టాలు కూడా తయారు చేసింది. అయితే చట్టం కన్నా విశ్వాసం ముఖ్యమని భావించేవాళ్లు, రాజ్యాంగం కన్నా మనుధర్మం ఉత్తమమని నమ్మేవాళ్లూ మాత్రం చట్టాలను చట్టుబండలు చేసి మానవత్వాన్ని మంటగలువుతున్నారు. మత విశ్వాసం, కులహౌదా చుట్టూ అల్లబడిన మాయ (మిత్)కు లోనై, 'స్థాయి' (స్టేటస్)కు బందీలై తమ కులం కలుషితం కాకుండా, మతం మలినం కాకుండా కాపాడుకోవాలన్న 'అహం'తో ఆలోచనలు కమ్మేయగా తమవేలితో తమ కండ్లనే పొడుచుకుంటున్నారు.

మానవత్వం ఉన్న తల్లిదండ్రులు, తోబుట్టువులు ఎవరైనా తాము అల్లారుముద్దుగా కనిపెంచుకున్న తమ రక్తం పంచుకు వుట్టిన వాళ్ళు పచ్చగా పది కాలాల పాటు బతకాలనుకుంటారు. అందుకు ఎంతో శ్రమిస్తారు. అయితే వివాహం విషయంలోకి వచ్చేసరికి తమ ఆచారాలను పాటించని తమ పిల్లల ఎడల హంతకులుగా మారిపోతారు. తమ పిల్లలను వివాహమాడే వ్యక్తులకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ, వారి దాంపత్య జీవితం సాఫీగా, సుఖవంతంగా సాగిపోతుందన్న నమ్మకమున్నప్పటికీ కేవలం కులం, మతం కారణంగా వారి వివాహాన్ని అడ్డుకుంటారు, వారిని అంతమొందించే దుస్థితికైనా దిగజారుతారు. దిగజారుతున్నారు కూడా. మన దగ్గర ప్రణరు ఉదంతం నుంచి, కేరళకు చెందిన హరియా ఇప్పుడు ఈ యువతి వరకూ ఇలాంటి ఉదంతాలు మన దేశంలో వేలూ లక్షలు.

నిజానికిది ఒక భయంకరమైన మానసిక సమస్య. అంతకుమించి భావజాల సమస్య. అవును! వ్యక్తులను తమతమ కులాల, మతాల పరిధిలో బంధించేందుకు సృాఎష్టించిన భావజాలాలు అనివార్యంగా ఆయా కుల, మతస్తుల బుర్రకెక్కి వారిని బుద్ధిహీనులుగా మార్చుతున్నాయి.

రక్త సంబంధీకులు అన్య కుల, మతస్తులను ప్రేమించి, పెండ్లాడే సమయంలో వారి కుటుంబ సభ్యులు ఇంత కిరాతకంగా ప్రవర్తించేందుకు వారి చుట్టూ ఉన్న సాటి కులస్తులు, మతస్తులు కూడా ఒక ప్రధాన కారణం. ఇంకా భూస్వామ్య భావజాలం అధికంగా ఉన్న మన దేశంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో గ్రామంపై తమ పట్టు నిలువుకునేందుకు కులపెద్దలు ఇలాంటి విషయాలలో ఆయా కుటుంబీకులపై నిర్ధాక్షిణ్యంగా, దారుణంగా ప్రవర్తిస్తారు. హర్యానా ఖాఫ్ పంచాయతీలంత భయంకరంగా భౌతిక దాడులకు పాల్పడనప్పటికీ, మానసికంగా, సామాజికంగా వారిని ఒంటరి చేసి, వెలివేస్తారు. కుల, మతాతీత వివాహాలు జరిగిన కుటుంబాలకు చెందిన యువతీ యువకులకు వివాహాలు కాకుండా వేధిస్తారు. సాటి సమాజం నుంచి ఎదురయ్యే ఈ దారుణ మానసిక, శారీరక, సామాజిక దాడిని తట్టుకోలేక తమ పిల్లలు చేసిన 'పాపానికి' ప్రక్షాళనగా పాము తన పిల్లలను తానే చంపుకుతిన్నట్టు ప్రవర్తిస్తారు.

ఈ నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం పలికిన హిత వచనాలు, చేసిన సూచనలు సాటి మనుషుల వుట్టుక కారణంగా వారిపై వివక్ష ప్రదర్శించే చెంపపెట్టులాంటివి. మూర్ఖపు కులతత్వం నిండిన తల్లిదండ్రులకు, రక్త సంబంధీకులకు కనువిప్పులాంటివి. సర్వోన్నత న్యాయస్థానం హితవచనాలను నిండుమనస్సుతో స్వీకరిద్దాం. మనమూ పాటిద్దాం. వివక్ష కానరాని ఉన్నత సమాజంవైపు అడుగులేద్దాం.

# ఒకే భాష ఎవరి కోసం..?

***"జన గణ మన అధినాయక జయహే!***
***భారత భాగ్యవిధాతా!***
***పంజాబు సింధు, గుజరాత, మరాఠా***
***ద్రావిడ, ఉత్కళ, వంగ!***
***వింధ్య, హిమాచల, యమునా గంగ***
***ఉచ్చల జలధితరంగ!"...***

అంటూ వైవిధ్య భరితమైన భారతదేశ భౌగోళిక, భాషా, సాంస్కృాఎతిక ముఖచిత్రాన్ని హృాఎద్యంగా ఆవిష్కరిస్తాడు విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్.. ఇది కోట్లాది మంది భారతీయులు గొంతుల్లో ప్రతిధ్వనించే మన జాతీయగీతం. మన జాతీయ భావనకు, నిజమైన భారతీయతకు ఓ ప్రతీక. రవీందడు చెప్పినట్టు భిన్న మతాలకు, భిన్నజాతులకు, భిన్న భాషలకు, విభిన్న సంస్కృాఎతులకు నిలయం ఈ నేల. భిన్నత్వంలో ఏకత్వం.. ఏకత్వంలో భిన్నత్వమే భారతీయతగా నిర్మించబడ్డ దేశం. కాబట్టే సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణమని "ప్రతిజ్ఞ" చేస్తున్నాం. కానీ నేడు ఆ భారతీయతకే ప్రమాదం ముంచుకొస్తుందా..? పాలకపార్టీ నేతల ప్రకటనలు, వారి పాలనా తీరూ చూస్తుంటే అవుననే సంకేతాలే కనిపిస్తున్నాయి. "ఒకే దేశం.. ఒకే భాష" అంటూ బీజేపీ అధ్యక్షుడు, హోం మంత్రి అమిత్‌షా తాజా ప్రకటన దీనిని మరింత రుజువు చేయటమే కాదు, దేశంలో ప్రకంపనలు సృాఎష్టిస్తున్నది.

"హిందీ దివస్" సందర్భంగా.. హిందీ జాతీయ భాషగా అమలు పరచాలనీ, అందరూ హిందీ మాట్లాడాలనీ, దేశాన్ని ఏకం చేయగలిగే భాష హిందీ ఒక్కటేననీ సెలవిచ్చారు అమిత్‌షా. ఇది రాజ్యాంగ విరుద్ధమే గాక, భారతదేశ ఔన్నత్యానికే పెను సవాలు. ఎందుకంటే.. ఈ దేశం భిన్న జాతుల, మతాల, భాషల, సంస్కృాఎతుల సమాహారం. అందుకే స్వాతంత్ర్యానంతరం ఈ దేశాన్ని "భారత యూనియన్"గా ప్రకటించుకున్నాం. కానీ, ఇప్పుడా సమాఖ్య స్ఫూర్తికే విఘాతం కలిగించే విధంగా బీజేపీ వ్యవహరిస్తున్నది. ఇప్పటికే అమలులోకి తెచ్చిన ఆర్టికల్ 370 రద్దు వంటి అప్రజాస్వామిక నిర్ణయాలు మొదలుకుని ఇప్పుడు "ఒకే దేశం ఒకే భాష" అనే అప్రజాస్వామిక ప్రతిపాదన వరకూ అన్నింటా ఇదే వ్యక్తమవుతుండటం గమనార్హం! ఈ దేశంలో 130 కోట్లమంది ప్రజలున్నారు. మెజారిటీ ప్రజలకు హిందీ మాతృా ఎభాష కాదు. దేశం మొత్తం మీద చూసినా హిందీ మాట్లాడేవారు 45శాతానికి లోపే. కాబట్టే మన రాజ్యాంగం 8వ షెడ్యూల్‌లో 22 భాషల్ని అధికార భాషలుగా గుర్తించింది. ఈ విధంగా అన్ని భాషలకూ సమాన ప్రాధాన్యతనిస్తూ మన భాషా సాంస్కృాఎతిక వైవిధ్యాన్ని కాపాడటానికి, భావోద్వేగపరమైన అనేక సమస్యల పరిష్కారానికీ కృాఎషి చేసారు మన రాజ్యాంగ నిర్మాతలు. ఈ నేపథ్యాన్ని విస్మరించి ఒక భాషను దేశం మొత్తం మీద రుద్దడమంటే అది ప్రజలపై దాడి చేయడమే.

# ఎ.పి.అంగన్వాడిల పై ఎస్మా అన్యాయం

### ప్ల కార్డులతో నిరసన



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచమని అడిగితే ఎస్మాలు ఉపయోగిస్తారా అని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) అనుబంధం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె విజయలక్ష్మిలు ఏపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్లగొండ సిడిపిఓ ఆఫీస్ ముందు నల్ల జెండాలు, ప్లేకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ వేతనాల కోసం సమ్మె చేస్తున్న ఏపీ అంగన్వాడీలపై ఏస్మా పేరుతో జీవో నెంబర్ రెండు తీసుకురావడం దుర్మార్గమైన చర్య అని అన్నారు.అధికారంలోకి వచ్చిన నాడు ఏపీ జగన్మోహన్ ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం కంటే ఎక్కువజీతాలు పెంచుతానని చెప్పిన మీ మాటలు ఎటు పోయాయి అని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలకు ఎంపీలకు ముఖ్యమంత్రులకు లక్షల్లో జీతాలు పెంచుకునే మీకు నిరంతరం పేద ప్రజల కోసం దేశ భవిష్యత్తుకు ఉపయోగపడే పిల్లలను తీర్చిదిద్దే వారికి మెరుగైనటువంటి పౌష్టికాహారం అందించేటువంటి అంగన్వాడీ టీచర్స్ కు ఎందుకు జీతాలు పెంచడంలేదని ప్రశ్నించారు.పదివేల జీతం టీచర్స్ కు, హెల్పర్స్ ,మినీ టీచర్స్ కు 7000 రూపాయల జీతంతో ఎలా అంగన్వాడీలు బతుకుతారని, వాళ్ళ కుటుంబ పోషణ ఎలా సాగుతుందని ప్రశ్నించారు.కడుపు కాలీ సమ్మె చేస్తుంటే జీతాలు పెంచకుండా ఎస్మా ఉపయోగించడం ప్రభుత్వ చేతగానితనం అన్నారు కార్మికులకు సమ్మెకు జన్మ హక్కు అని దాన్ని కాలరాసే ఏ ప్రభుత్వానికైనా తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు గతంలో అంగన్వాడీ టీచర్లను గుర్రాలతో తొక్కించిన చంద్రబాబు శంకరగిరి మాన్యాలు పట్టారని గుర్తు చేశారు. ఇప్పటికైనా జగన్ ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగులతో చర్చలు జరిపి వేతనాలు ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు కార్మిక వర్గం ఎక్కడ పోరాటాలు చేసిన వారికి అండగా సంఘీభావంగా సిఐటియు ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సునంద, సముద్రమ్మ, సరిత, రేణుక, అనిత, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

# రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలి

### బండా శ్రీశైలం

చిట్యాల, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారంగా 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసి ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. చిట్యాల మండల కేంద్రంలోని స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో మంగళవారం జరిగిన రైతు సంఘం చిట్యాల మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతుబంధు అమలుపరుస్తూ ధరణిలోని లోపాలను సవరించి ,రైతుల రికార్డులలో ఎలాంటి తప్పులు లేకుండా సరిచేయాలని కోరారు. రైతులు పండించే ధాన్యానికి మద్దతు ధరపై 500 రూపాయలు బోనస్‌గా ఇస్తామన్న హామీని నెరవేర్చాలని కోరారు. లడే రాములు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా, చిట్యాల మాజీ సర్పంచ్ జిట్ట నగేష్ ,రైతు సంఘం మండల నాయకులు బొబ్బలి సుధాకర్ రెడ్డి, అవిశెట్టి నర్సింహా, శీలా రాజయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.



# బిల్‌కిస్ బానో కేసు తీర్పుపై హర్షం

### ఐద్వా

## గుజరాత్ రాష్ట్ర మంత్రివర్గం రాజీనామా చేయాలి

## పాలడుగు ప్రభావతి కేంద్ర కమిటీ సభ్యురాలు



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : భారత సుప్రీంకోర్టు బిల్ కిస్ బానో కేసుపై తీర్పునిస్తూ ఆ కేసులో ముద్దాయిలైన 11 మంది విడుదల అవటానికి కారణ మైన గుజరాత్ ప్రభుత్వ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు తప్పు పట్టింది. రెండు వారాలలోగా 11 మంది ముద్దాయిల ను విడుదల అయిన జైలు అధికారుల ముందు లొంగిపోవాల్సిందిగా ఆదేశా లిచ్చిందని ఈ తీర్పును అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం కేంద్ర కమిటీ సభ్యురాలు పాలడుగు ప్రభావతి హర్షం వ్యక్తం చేశారు. న్యాయమూర్తులైన జస్టిస్ నాగరత్నమ్మ, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌ల సుప్రీంకోర్టు బెంచ్ 2002 నాటి గుజరాత్‌లో జరిపిన అత్యాచారాల హంతక ముద్దాయిలకు శిక్షాకాలంలో రెమిషన్ ఇవ్వవచ్చుననే నిర్ణయంతో సిఫార్సు చేసిన గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వ చర్యను తప్పు పట్టిందని అన్నారు. ఆ సిఫార్సుని ఆధారం చేసుకుని ఒకానొక సుప్రీంకోర్టు బెంచ్ యావత్ జీవకారాగార శిక్ష అనుభవిస్తున్న వారిని 2022 ఆగస్టు 15న విడుదల చేసిన సంగతి తెలిసిందే. అసలు అలాంటి రెమిషన్ యధాలాపపు నిర్ణయమని, అలాంటి నిర్ణయం గైకొనే అర్హత గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వానికి లేదు అని కూడా సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని వివరించారు. 2002లో గోధ్రా రైలులో సంభవించిన మారణకాండ సాకుతో, నరేంద్ర మోడీ ముఖ్యమంత్రిగా ఉండిన గుజరాత్ రాష్ట్రంలో ప్రపంచ మానవాళి సిగ్గుపడేలా అమాయక ముస్లిం ప్రజానీకం పై ఘోరమైన హత్యాకాండ, మహిళలపై అత్యాచారాలు రోజుల తరబడి జరిగాయని అలాంటి దాడుల నుండి తప్పించుకోవటానికి 2002 మార్చి 3వ తేదీన అహ్మదాబాద్ కు దగ్గరలోని రంధిక్ పూర్ అనే గ్రామం విడిచి పోతున్న వారిలో ఐదు నెలల గర్భవతిగా ఉన్న బిల్ కిస్ బానో అనే 21 ఏళ్ల మహిళపై సామూహిక అత్యాచారం జరిపి ఆమె మూడేళ్ల పసి బాలికతో సహా 7గురు కుటుంబ సభ్యులను హత్య గావించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సంవత్సరం నుండి ఆ కేసు పలు మలుపులు తీసుకుంది. సి.బి.ఐ ప్రత్యేక కోర్టులో విచారణ జరిపారు. గుజరాత్ రాష్ట్రంలో విచారణ జరపటానికి వీలులేదని మహారాష్ట్రలో దానిని సాగించగా దాని బొంబాయి ట్రయల్ కోర్టు 11 మంది ముద్దాయిలకు 2008లో యావజ్జీవ కారాగార శిక్షను విధించింది . 2017లో బొంబాయి హైకోర్టు వారి శిక్షను ఖరారు చేసింది. 2019లో సుప్రీంకోర్టు బిల్ కిస్ బానోకు 50 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించమని గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిందని అన్నారు. ఈ కేసులో ముద్దాయిలకు మరణశిక్ష విధించ దగినప్పటికీ దానిని యావత్ జీవకారాగార శిక్షగా మార్పు చేశారని, కొన్ని కోర్టు సవరణలను అడ్డం పెట్టుకుని 14 ఏళ్ల శిక్షకాలం తరువాత వారికి రెమిషన్ అవకాశాన్ని గుజరాత్ ప్రభుత్వం ఇచ్చింది. వాస్తవానికి కేసు విచారణ జరిగిన, శిక్ష విధించిన మహారాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వానికి మాత్రమే రెమిషన్ గురించిన సిఫారసు చేసే అవకాశం ఉన్నది. కానీ, ఆ హక్కును అడ్డం పెట్టుకొని గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం రెమిషన్ సిఫారసు చేసింది. ఆ విధంగా భయంకర నేరానికి పాల్పడిన 11మంది ముద్దాయిలకు 75 ఏళ్ల స్వాతంత్ర అమృతకాలం అని పేరుపొందిన 2022 ఆగస్టు 15న విడుదల అయ్యే అవకాశం లభించింది. వారిని గుజరాత్ రాష్ట్ర బిజెపి నాయకులు దండలతో అభినందనలతో స్వాగత సత్కారాలు నిర్వహించటం విజయోత్సవాలు జరిపటం సిగ్గుచేటు అన్నారు. తీర్పునిచ్చిన సుప్రీంకోర్టు, తనకు లేని అధికారాలను ఉపయోగించుకుని బిల్ కిస్ కేసులో ముద్దాయిలకు గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం రెమిషన్ వచ్చేట్లు చేయటాన్ని తప్పు పట్టిన దృష్ట్యా, తక్షణమే గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్గం రాజీనామా చేయాలన్నారు. నేడు గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వ చర్యను పూర్తిగా ఖండిస్తూ సుప్రీం కోర్టు తీర్పునివ్వడం ఐద్వా హర్షం వ్యక్తం చేస్తుందని తెపారు. గుజరాత్ రాష్ట్ర క్యాబినెట్ రాజీనామా చేయాలని ఐద్వా తరుపున డిమాండ్ చేస్తున్నారు.

# కస్తూరి ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

చిట్యాల, మేజర్‌న్యూస్ : కస్తూరి ఫౌండేషన్ సేవలను నిరుపేద విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలని ఫౌండేషన్ సభ్యులు పంతంగి కరుణాకర్ గౌడ్ తెలిపారు.కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీచరణ్ సహకారంతో మంగళవారం చిట్యాల మండలంలోని వట్టిమర్తి,వనిపాకల, చిట్యాల, గుండ్రాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను సుమారు 200 మంది విద్యార్థులకు ఫౌండేషన్ సభ్యులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు పంతంగి కరుణాకర్ గౌడ్ నిరుపేద విద్యార్థులను అదుకోవడమే కస్తూరి ఫౌండేషన్ లక్ష్యమని రాబోయే వార్షిక



పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాల ఉపాధ్యాయులకీ,తల్లిదండ్రులకీ గొప్ప పేరు ప్రాఖ్యతలు తీసుకురావాలని విద్యార్థులకీ శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు తెలంగాణ నల్లగొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాదం బిక్షపతి, పాఠశాలల హెచ్.ఎంలు కరుణాకర్ రెడ్డి, సైదులు గౌడ్, అంజిరెడ్డి, కస్తూరి ఫౌండేషన్ సభ్యులు ఎలకపల్లి మహేష్, సమ్మిడి నవీన్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తున్న ఆర్ఎం






యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ఆదేశాల మేరకు యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపోలో మంగళవారం వనభోజనాల సందడి నెలకొంది. ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులు, కార్మి కులు సంయుక్తంగా భోజనాలు చేశారు. అనంతరం నిర్వహించిన క్రీడా పోటీల్లో వారంతా ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన వారికి నల్గొండ ఆర్ఎం ఎస్. శ్రీదేవి బహుమతులు అందజేశారు. డిపో మేనేజర్ బి. శ్రీనివాస్, గ్యారేజీ ఇంచార్జీ హనుమాన్ నాయక్, ట్రాఫిక్ ఇంచార్జీ ఎం. హుసేన్, డిపో సూపర్ వైజర్స్ లు, డిపో ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎంపీ

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన నాగార్జున హైస్కూల్ కరస్పాండెంట్, జర్నలిస్టు మారగాని వెంకన్న మాతృమూర్తి మారగాని జయమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా మంగళవారం మాజీ భువనగిరి పార్లమెంట్ సభ్యులు బూర నరసయ్య గౌడ్ మృతురాలి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ కడియం రామచంద్రయ్య, నియోజకవర్గ కన్వీనర్ కాప రవి కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు మద్ది సంజీవరెడ్డి, నాయకులు సాగర్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య



# కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలనీ సందర్శించిన మున్సిపల్ చైర్మన్

**- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయాలని ఆదేశాలు**

**- పాఠశాలకు కావాల్సిన వసతులు ఏర్పాటు చేయిస్తామని హామీ**



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల పట్టణ కేంద్రంలోని 13వ వార్డులో ఉన్నటువంటి కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలను చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ వెన్ రెడ్డి రాజు మంగళవారం సందర్శించారు. విద్యార్థులు నీటి సమస్య ఉందని చెప్పగానే వెనువెంటనే ఆ సమస్యను అక్కడికక్కడే పరిష్కరించారు. అదేవిధంగా పక్కనే ఉన్నటువంటి డ్రైనేజీతో దోమల బెడద లేకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంగా ఏర్పాటు చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్ రాంబాబుకు ఆదేశించారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణ కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలకు కావల్సినటువంటి అన్ని వసతులను కల్పించి బాలికలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్ రెడ్డి, కస్తూర్బా గాంధీ స్పెషల్ ఆఫీసర్ కంది భవాని, నాయకులు తొర్పునూరి రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు పెద్దపీట వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- విప్ బీర్ల ఐలయ్య**



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆలేరు పట్టణంలో మంగళవారం కళ్యాణ లక్ష్మీ చెక్కులను ప్రభుత్వ విప్ అలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పంపిణీ చేశారు. మండలంలో 64చెక్కులను లబ్ధిదారులకు అందించారు. మిగిలిన రాని చెక్కులను ఆర్డీవో ధ్వారా తొందరలోనే లబ్ధిదారులకు అందిస్తామన్నారు. కళ్యాణ లక్ష్మీ వల్ల బాల్యవివాహాలు తగ్గాయని అన్నారు. ప్రభుత్వ ఏర్పడిన నెల రోజుల్లోనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అశోక్, మున్సిపల్ కౌన్సిలర్లు, తహసీల్దార్, ఎంపీడీఓ పాల్గొన్నారు.

# పంటల పరిశీలన

**ఎడిఎ ఎల్లయ్య**



నాంపల్లి, మేజర్‌న్యూస్ : మునుగోడు సహాయ వ్యవసాయ డివిజన్ అధికారి ఎల్లయ్య మంగళవారం నాంపల్లి మండలంలోని నేరళ్ళపల్లి గ్రామంలో వ్యవసాయ పంటలు పరిశీలించారు. వెరిఫికేషన్‌లో భాగంగా వరి, ఇతర పంటలను సర్వే నెంబర్ల వారిగా పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. వారి వెంట ఎఇఓ సాయికుమార్, రైతులు నర్సింహ్మా, సత్తయ్య పాల్గొన్నారు.

# శిరిడి సాయిబాబా ఆలయంలో సామూహిక సత్యసాయి వ్రతాలు





గుండాల, మేజర్‌న్యూస్: మన తెలంగాణ గుండాల షిరిడి సాయిబాబా ఆలయంలో 17వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో వేద పండితులు శ్రీనివాస్ శర్మ బృందం చే హోమ కార్యక్రమంలో భక్తులు వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు సామూహిక సత్యసాయి వ్రతారాల్లో కుటుంబ సమేతంగా పాల్గొని వార్షికోత్సవం ఘనంగా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు క్షీరాభిషేకం, కాగలహారతి, పూర్ణహత్తో కార్యక్రమం ముగించారు. సందర్భంగా ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అందం సంజీవరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరసరపు యాదగిరి వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలూరు రామ్ రెడ్డి, పెద్దపడిశాల ఎంపిటిసి కోరన్న, నరేష్ అట్ల విష్ణువర్ధన్ రెడ్డి, అందం సంజీవరెడ్డి, సాయిబాబా ట్రస్ట్ సభ్యులు జె. కృష్ణయ్య, సుధాగాని రామచంద్రు, పొడిచేటి వెంకన్న స్వామి, శెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# నెహ్రూ యువ కేంద్రంలో జిల్లా స్థాయి వక్తృత్వ పోటీలు



భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సిఎస్ఎన్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నెహ్రూ యువ కేంద్రం భారత ప్రభుత్వం నల్లగొండ ఆద్వర్యంలో "మై భారత్ - వికసిత్ భారత్-2047"అనే అంశంపై కళాశాల విద్యర్థులకు వక్తృత్వ పోటీలు మంగళవారం నిర్వహభించారు. వీరి నుండి ముగ్గురును వీజేతలుగా ప్రకటించారు. రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలలో అఫ్రాన్, అఫ్రిద్ పాల్గోంటారని నెహ్రూ యువ కేంద్రం అధికారి ప్రవీణ్ సింగ్ తెల్పారు. ఈ కార్యక్రమములో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పాపిరెడ్డి మాటలాడుతు జిల్లా స్థాయిలో నాల్గోన్న విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో పాల్గోంటారని అయన తెల్పారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రతి జిల్లా నుండి ఒకరు చోప్పున మొత్తం 33 మంది పాల్గోంటారని తెల్పారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనభరిచిన వారికి లక్ష రూపాయాలను అందిస్తారని తెల్పారు. విజేతలకు ప్రిన్సిపాల్ బహుమతులను అందజేసారు. ఈ కార్యక్రమములో కొండ నాయక్, కరుణ్, అంజనేయులు తదితరులు పాల్గోన్నారు.

# సర్వసభ్య సమావేశం

**ఎంపిడీఓ సోమ సందర్ రెడ్డి**

కనగల్, మేజర్‌న్యూస్ : ఈ నెల 12న సర్వసభ్య సమావేశం ఎపీడీఓ కార్యాలయంలో నిర్వహించ నున్నట్లు ఎంపీడీఓ సోమసందర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పూర్తి సమాచారంతో సకాలంలో హాజరు కావాలని సూచించారు.

# సాధన పెస్ట్ ఆఫ్ క్రియేటివిటీ ఫెస్టివల్



దేవరకొండ, మేజర్‌న్యూస్ : స్థానిక ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల దేవరకొండలో సాధన పేస్ట్ ఆఫ్ క్రియేటివిటీ 2024 ను ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమావత్ రవి అధ్యక్షతన నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ జి. యాదగిరి తో పాటు జూనియర్ కళాశాలల అసోసియేషన్ అధ్యక్షుడు భాను నాయక్, దేవరకొండ నియోజక వర్గం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అందరూ పాల్గొన్నారు. అంతేకాకుండా కళాశాల సిపిడిసి సెక్రెటరీ పి.జె సామ్సంగ్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు గాజుల రాజేష్ కుర్ర విద్యార్థుల సంఘం జనరల్ సెక్రెటరీ కె. మల్లిఖార్జున్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రామరాజు, సాధన పేస్ట్ కో ఆర్డినేటర్ ఎన్ బాలు, డాక్టర్ ఎస్ శారదాదేవి, డాక్టర్ కె. లింగమయ్య, శ్రీ లింగారెడ్డి, జి. కోటయ్య, డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ రేణుక, ఎస్.కె. హరిఫా, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి

**ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య**






కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య అన్నారు. మండల పరిషత్ సర్వ సభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి సహకారంతో మండలాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కూచిపూడి ఎంపీటీసీ శంకరశెట్టి కోటేశ్వరరావు మాట్లాడుతూ పలు సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. జడ్పీటీసీ కృష్ణ కుమారి శేషు, ఎంపీడీఓ విజయశ్రీ, పలు గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

# ఈ నెల 11 లోగా అడ్మీషన్లకు దరఖాస్తు చేసుకోవాలి

**కో ఆర్డినేటర్ జహీర్**



కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో చేరాలనుకునేవారు ఈ నెల 11 లోగా దరఖాస్తు చేసుకోవాలని సిటీ సెంట్రల్ హై స్కూల్ కో ఆర్డినేటర్ జహీర్ తెలిపారు. ఓపెన్ విద్యను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి సమాచారం కోసం 98484 12323 నెంబరులో సంప్రదించవచ్చున్నారు.